ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాపక్షం/నస్పూర్: దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య (స్థానిక సంస్థలు), వి.రాములు (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కలీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 01 నవంబరు, 2026 | పేజీలు : 08

ఎఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/పెద్దపల్లి ; సింగరేణిలో కార్మిక వర్గ పోరాటాల స్ఫూర్తితో సంస్థను కాపాడుకుంటూ భవిష్యత్తు తరాలకు ఏఐటియుసి చేసిన పోరాటాలు, ఉద్యమాలు స్ఫూర్తి కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ1 ఏరియాలోని గనులు, ఓసిపి5, డిపార్ట్‌మెంట్లపై ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన పతాకాల ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యం రాకముందు దేశ ప్రజల సంక్షేమం కోసం, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం 1920 అక్టోబర్ 31న బొంబాయిలో ఏఐటియుసి కేంద్ర కార్మిక సంఘంగా లాలా లజపతిరాయ్ అధ్యక్షులుగా, చమన్ లాల్ ప్రధాన కార్యదర్శిగా ఆవిర్భవించిందని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ, కార్మిక హక్కుల సాధనలోనూ ఏఐటియుసి చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గా సింగరేణి సంస్థలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి యూనియన్ అని పేర్కొన్నారు. నేడు దేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని,వాటిని రద్దు చేయాలని,రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, దేశాన్ని రక్షించుకోవాలని ఏఐటియుసి కేంద్ర కమిటీ 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో ప్రభుత్వ రాజకీయ జోక్యం వల్ల సంస్థను పాలకులు నిర్వీర్యం చేశారని ఆరోపించారు. సంస్థలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని ఏఐటియుసి అనేక పోరాటాలు, ఉద్యమాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.పాలక ప్రభుత్వాలు రాజకీయ జోక్యాన్ని అరికట్టి సంస్థను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. నిధుల కొరతతో కార్మికులకు రక్షణ పరికరాలు, ఉత్పత్తికి అవసరమైన యంత్రాలను సమకూర్చటంలో సంస్థకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గుర్తింపు సంఘంతో కుదుర్చుకున్న 24 డిమాండ్ల ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, ప్రతి నెలా ఏరియా స్థాయిలో మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన వారికి వైద్యపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సంస్థలో డిపెండెంట్ ఉద్యోగాలకు అర్హులైన వారు వి.టి.సి పూర్తి చేసి ఐదు, ఆరు నెలలు గడిచినా నియామక పత్రాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. కార్మికుల సొంతింటి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే నవంబర్ 4న సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల జీఎం కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కప్పంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు (శ్రీను లు మాట్లాడగా, ఆర్జీ1 బ్రాంచి సహాయ కార్యదర్శి మాదన మహేష్, ఉపాధ్యక్షులు సంకె అశోక్, బోగ సతీష్ బాబు, నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, దొంత సాయన్న, చెప్యాల భాస్కర్, ఎం.చక్రపాణి, గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య, ఫిట్ సెక్రటరీలు మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న,గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, బొల్లి శ్రీనివాస్, గొడిశల నరేష్, ఏ.వి.ఎస్.ప్రకాశ్,తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు
చిరస్మరణీయం: మంత్రి



ప్రజాపక్షం/ధర్మపురి: దివంగత భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శనివారం ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరా గాంధీ దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి విశేష కృషి చేశారని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటంలో ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు.ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాలగౌడ్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్,కౌన్సిలర్లు సంగి ఆనంద్,అయ్యోరి వేణుగోపాల్,నాయకులు జక్కు రవీందర్, జె.నుముఖ్,ఎన్.గణేష్,సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల పరిరక్షణే ఎఐటియుసి లక్ష్యం

ప్రజాపక్షం/మెట్‌పల్లి : భారతదేశ తొలి కార్మిక సంఘమైన ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మెట్‌పల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వెల్లుల్ల రోడ్డులో ఏఐటీయూసీ జెండాను జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎశమేని గణేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు సాగిస్తోందని తెలిపారు.సంఘం నిర్వహించిన అనేక ఉద్యమాల ఫలితంగా కార్మికులకు పలు చట్టాలు,హక్కులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాల సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు, చట్టాలను బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.కార్మికుల హక్కుల పరిరక్షణకు వారంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, ప్రతి కార్మికుడికి నెలకు కనీస వేతనంగా రూ.26 వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, పండుగ సెలవులు, జాతీయ సెలవులు, ప్రసూతి సెలవులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి ఎండీ ఉస్మాన్,మెట్‌పల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్,యు.శ్రీనివాస్,సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గద్దల బాలరాజు, పొట్ట ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాతా వినయ్, ఓడల రాకేష్, చౌదరి శివకుమార్,గోవర్ధన్, మాతంగి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సిఐ కాసర్ల శశిధర్‌కు ప్రతిష్ఠాత్మక కేంద్ర హోంమంత్రి దక్షతా పథకం

ప్రజాపక్షం/కరీంనగర్: విచారణ విభాగంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌కు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు "కేంద్ర హోంమంత్రి దక్షతా పథకం – 2026" లభించింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నం. 155/2019 హత్య కేసులో ఆయన అత్యుత్తమ దర్యాప్తు నిర్వహించారు. శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో పకడ్బందీగా ఛార్జిషీట్ దాఖలు చేయడంతో, కరీంనగర్ ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు మొత్తం 15 మంది నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1,500 జరిమానా విధించింది. ఈ కేసులో ఆయన కనబరిచిన వృత్తిపరమైన నైపుణ్యం, నిబద్ధతను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కాసర్ల శశిధర్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శాలువాతో సత్కరించి అభినందించారు. జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు లభించడం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన సాధించిన విజయం ఇతర పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని అభినందించారు.



నీటిని వృథా చేస్తే రూ.2 వేలు జరిమానా



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : నీటిని వృధా చేయకుండా నీటి కుళాయిలకు ఆన్ ఆఫ్ బటన్‌లను ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా నీటిని వృధా చేస్తే రూ.2 వేలు జరిమానా విధిస్తామని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జిందం కళచక్రపాణి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 21 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టి ఆమోదించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త సేకరణకు సిరిసిల్ల పట్టణంలో గృహాలకు చెత్తబుట్టలను పంపిణీ చేయుటకు రూ.10 లక్షలు, మంచినీటి సరఫరాకు వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయుటకు రూ.5 లక్షలు, కోతులను బంధించి అటవీ ప్రాంతాలకు తరలించుటకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఎండి ఖదీర్ పాషా, వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ విప్ బుర్ర మల్లికార్జున్, కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల : సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలని అదనపు జిల్లా కలెక్టర్ గడ్డం నగేశ్ అన్నారు. భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో శనివారం ఆడిటోరియంలో జాతీయ ఐక్యతా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉద్యోగులు, సిబ్బంది ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకభూమిక పోషించడమే కాకుండా స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఘనత ఆ ఉక్కు మనిషికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఎంసి వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం / మానకొండూర్ : మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవి సీడ్స్ అధినేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీడ్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అభిమానులతో కలిసి రేమిడి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్దఎత్తున హాజరై ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు నందగిరి రవీంద్రా చారి, ఏఎంసీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, ఊటురు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు తమ్మిశెట్టి రాజేశ్, రామినేని రమణ, ఎర్రల కవిత, కోండ్ర రాంబాబు, రామగిరి సారయ్య, బొల్లం నరేందర్, నీలేష్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత మోదీదే

ప్రజాపక్షం/మల్లాపూర్ : దేశ విదేశాల్లో భారతదేశ ప్రతిష్టను చాటి చెప్పిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి దక్కుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అను ప్ రావు అన్నారు. ఈ మేరకు శనివారం వాల్గొండ గ్రామంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో కాక్రోచ్ జనతా (సి జె పి) పార్టీ, ప్రతిపక్ష పార్టీలు భారత ప్రభుత్వాన్ని కూలదోయడానికి కంకణం కట్టుకొని దేశ రాజధానిలో కాక్రోచ్ జనతా పార్టీ తో అరాచకాలు నిరసన కార్యక్రమాలు చేయిస్తున్నాయని,విదేశీ శక్తుల పెట్టుబడులతో సీజేపీ పార్టీ నాయకులు దేశంలో అధికార మార్పిడి చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అమాయకపు విద్యార్థులను రెచ్చగొట్టి ఉద్యమాల పేరుతో నిరసన కార్యక్రమాలు చేస్తూ సంఘ విద్రోహ శక్తులుగా సి జె పి తయారైందన్నారు. వీరు చేస్తున్న అరాచకాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని వీరిని తరిమికొట్టే రోజులు ముందున్నాయని ప్రతి పౌరుడు ప్రతి ఇంటికి సమాచారాన్ని చేరవేయాలని బిజెపి నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు పూదారి అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి ,మండల ఇన్చార్జి నరేందర్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు శేఖర్,ఉపాధ్యక్షులు నాగరాజు, బిజెపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

గ్రానైట్ లారీని ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

ప్రజాపక్షం/కరీంనగర్, కొత్తపల్లి : గ్రానైట్ లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన కొత్తపల్లి మండలం అసిఫ్ నగర్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .... గ్రానైట్ లారీ (టిఎస్02 యూసి 4773) గ్రామ శివారులోని గ్రానైట్ ఫ్యాక్టరీ లోకి వెళ్తుండగా కరీంనగర్ వన్ డిపోకు చెందిన (టిఎస్ 02 యూసి 6303) ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న లారీని వెనక నుండి ఢీ కొట్టింది. బస్సులో 24 మంది ప్రయాణికులు ఉండగా ఐదుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని స్థానికులు 108 లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా,బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన, నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని ఆకాంక్షించారు.



క్షతగాత్రులకు మెరుగైన వైద్యం: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా: ఆర్టీసీ బస్సు, కంటైనర్ ఢీకొన్న ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఆర్టీసీ డీఎంతో ఫోన్‌లో మాట్లాడిన కలెక్టర్.. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని కలెక్టర్ భరోసా ఇచ్చారు. కరీంనగర్ ఆర్డిఓ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని, గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం/ఇల్లందకుంట : ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలోని పేదరికం పోవడానికి ఇందిరా గాంధీ ఎన్నో కార్యక్రమాలు చేసిందని బ్యాంకు సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి బాంకుల జాతీయీకరణ లాంటి కార్యక్రమాలు ఎన్నో చేసిందని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఇందిరా గాంధీ అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల మండల అధ్యక్షుడు గూడెపు ఓదెలు, మూడేళ్ల రమేశ్, బోగం సాయిరాం, బండి మల్లయ్య, తోడేటి కిషన్, ముష్కే కుమారస్వామి, దార రమేశ్, కీటిక తిరుపతి రెడ్డి, చెల్లూరు తిరుపతి, ఆరే రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్‌లో

ప్రజాపక్షం / మానకొండూర్ : మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీసీసీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీందర్ చారి ముఖ్య అతిథిగా హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు నందగిరి రవీంద్రా చారి, ఏఎంసీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, ఊటురు సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు తమ్మిశెట్టి రాజేశ్, రామినేని రమణ, ఎర్రల కవిత, చిరంజీవి, అశోక్, ముక్కెర సతీష్,నీలేష్, మొగిలి పాల్గొన్నారు.

ప్రతిభాపాటవ పోటీల్లో మానేరు విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : ప్రజ్ఞాభారతి కరీంనగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువతరానికి నిత్య ప్రేరణ పథం 150 ఏళ్ల వందేమాతర గీతం ప్రతిభాపాటవ పోటీల్లో కరీంనగర్ లోని మానేరు విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ సరితా రెడ్డి తెలిపారు. గీత బృందగానం, అభినయం, చిత్రలేఖన అంశాల్లో విద్యార్థులు రాణించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను మానేరు విద్యా సంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి అభినందించారు. విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులను మానేరు విద్యా సంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణా రెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్లు, ఇంఛార్జీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

డంప్ యార్డ్ సమస్యకు రూ.17 కోట్ల కేటాయింపు

ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్ : నగరంలోని డంప్ యార్డు సమస్య పరిష్కారం కోసం కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ రూ.17 కోట్లు నిధులు కేటాయించడాన్ని పార్టీలకతీతంగా స్వాగతిస్తున్నట్లు 9వ డివిజన్ కార్పోరేటర్ పడిశెట్టి భూమయ్య తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. గతంలో కేటాయించిన రూ.16 కోట్ల నిధులు ఏమయ్యాయో ప్రజలకు తెలుసునని ఈ సారి నిధులు కాకుండా డంప్ యార్డు తొలగింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్ కార్పోరేటర్‌గా డంపు యార్డ్ తొలగించే బాధ్యత తనదేనని తొలగించకపోతే ప్రజల వద్దకు వెళ్లి మళ్లీ ఓట్లు అడగనని భూమయ్య స్పష్టం చేశారు.

బాధితుడి వైద్యానికి రూ.1.30 లక్షల ఆర్థిక సాయం

ప్రజాపక్షం/ధర్మపురి : రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కేంద్రానికి చెందిన నీలం నర్సింహులుకు వైద్యం కోసం సామాజిక మిత్రులు రూ.1.30 లక్షల ఆర్థిక సహాయం అందించారు.నర్సింహులు గతంలో కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. ప్రస్తుతం రెండు కిడ్నీలు చెడిపోవడంతో పని చేయలేని పరిస్థితి ఏర్పడింది. భార్య భాగ్యలక్ష్మి ఇళ్లలో వంట పనులు చేస్తూ ముగ్గురు కూతుళ్లను చదివిస్తూ అద్దె ఇంట్లో నివాసముంటున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండటంతో వైద్య ఖర్చులు



భరించడం వారికి భారంగా మారింది. ఈ పరిస్థితిని తెలుసుకున్న జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణుకుంట రమేష్ అక్టోబర్ 3న ఫేస్‌బుక్‌లో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. బాధితుడి భార్య భాగ్యలక్ష్మి బ్యాంకు ఖాతా వివరాలను కూడా అందులో పొందుపరిచారు.స్పందించిన ఎన్నారైలు,ఇతర దాతలు తమ వంతు సహాయంగా రూ.1.30 లక్షలు అందించారు. త్వరలో బాధితుడికి కిడ్నీ సర్జరీ చేయనున్నారని రమేష్ తెలిపాడు.

మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి



ప్రజాపక్షం/మెట్‌పల్లిః మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు,వైద్య పరికరాలు,ఇతర సౌకర్యాలను సమకూర్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.అనంతరం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు,వైద్య సిబ్బంది హాజరు,మందుల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యులు,సిబ్బందితో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి నాణ్యమైన చికిత్స అందించాలని సూచించారు.వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీఓ నరసింహారావు,కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వర్షపు నీటి సంరక్షణకు ఫాం పాండ్లు

ప్రజాపక్షం/పెగడపల్లి : వర్షపు నీటిని సంరక్షించడం, భూగర్భ జలాలను పెంపొందించడం, పంటలకు అవసరమైన నీటిని నిల్వ చేసుకోవడం లక్ష్యంగా బతికపల్లి, లింగాపూర్ గ్రామాల్లో ఫాం పాండ్ పనులు చేపట్టారు. బతికపల్లి గ్రామంలో సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్ ఫాం పాండ్ పనులను ప్రారంభించగా,లింగాపూర్ గ్రామంలో సర్పంచ్ కాశెట్టి వీరేశం వి.బి.జి. రామ్ జీ పథకం కింద చేపట్టిన ఫాం పాండ్ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో ఫాం పాండ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చని తెలిపారు. దీనివల్ల భూగర్భ జలాల మట్టం పెరగడంతోపాటు పంటలకు అవసరమైన నీరు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కస్తూరి పద్మ, వార్డు సభ్యులు ఎలగొండ మోహన్,గొల్ల కవిత, పంచాయతీ కార్యదర్శులు నిఖిల్ రెడ్డి, తిరుపతి,టెక్నికల్ అసిస్టెంట్ రాజేశం,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, ఉపాధి హామీ మేట్ రేణుక,ప్రశాంత్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

బొంకూర్‌కు ఆర్‌టిసి బస్సు సౌకర్యం పునరుద్ధరణ

ప్రజాపక్షం/గొల్లపల్లి ః జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని బొంకూరు గ్రామ ప్రజల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తక్షణమే స్పందించి బొంకూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించారు.

సమస్యను పరిష్కరించిన మంత్రి బొంకూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు ప్రయాణాల పరంగా స్థానికులు పడుతున్న అవస్థలను స్థానిక గ్రామ సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్ ఇటీవల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థుల కష్టాలను ఆలకించిన మంత్రి తక్షణమే స్పందించారు. వెంటనే ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ (డీఎం) తో ఫోన్ ద్వారా మాట్లాడారు. బొంకూరు గ్రామ ప్రజలకు ఎలాంటి ప్రయాణ ఇబ్బందులు లేకుండా తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.మంత్రి ఆదేశాలతో ఆర్టీసీ అధికారులు



బొంకూరు గ్రామానికి బస్సు సర్వీసును ప్రారంభించారు .

మంత్రి కి,ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు : గ్రామ ప్రజల సమస్యను ,మంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినందుకుగాను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి,అలాగే ఆర్టీసీ డీఎం కి,ఆర్టీసీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ ముల్కల శిరీష శ్రీనివాస్,ఉప సర్పంచ్ శ్రీధర్ ,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీధర్, సోషల్ మీడియా ఇన్చార్జి కనపర్తి ప్రవీణ్ రావు, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

60 ఏళ్ల తర్వాత కొండగట్టులో శ్రీ హనుమాన్ చందనోత్సవం

ప్రసాద్ ప్రజాపక్షం/జగిత్యాల : కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో సుమారు 60 సంవత్సరాల అనంతరం నిర్వహించనున్న శ్రీ హనుమాన్ చందనోత్సవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.శనివారం ఐడీఓసీలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 15 నుంచి 20 వరకు స్వామి వారి చందనోత్సవం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 29 వరకు 40 రోజుల పాటు భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించారు.నిజరూప దర్శనానికి రోజుకు సుమారు 50 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, పోలీసు బందోబస్తు, ప్రత్యేక బస్సులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భక్తుల



సౌకర్యార్థం చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, మూడు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యులు, మందులు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్పీ కె. పురుషోత్తం రెడ్డి, కొండగట్టు ఈవో ఎన్. అంజనారెడ్డి,డీపీఓ మదన్మోహన్, డీఎంహెచ్‌ఓ సుజాత,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంపై వేటు..

ప్రజాపక్షం/కోరుట్ల : విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన కారణాలతో కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీతా రాణిని తక్షణమే సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 31న జిల్లా కలెక్టర్ కోరుట్ల ఏరియా ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా, సూపరింటెండెంట్ సంబంధిత సమర్థ అధికారి నుంచి ముందస్తు అనుమతి పొందకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. ఆసుపత్రి పరిపాలన, సిబ్బంది పర్యవేక్షణ,రోగులకు నిరంతర వైద్యసేవలు అందేలా చూడాల్సిన బాధ్యత కలిగిన అధికారి స్వయంగా అనుమతి లేకుండా గైర్హాజరు కావడాన్ని ఉత్తర్వుల్లో తీవ్రంగా పరిగణించారు.అంతేకాకుండా, ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిలో దాదాపు సగం మందికి ఒకేసారి సెలవులు మంజూరు చేసినట్లు గుర్తించారు. ఆసుపత్రి సేవలు నిరాటంకంగా కొనసాగేందుకు అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడకుండా సెలవులు మంజూరు చేయడం పరిపాలనా నిర్లక్ష్యాన్ని,



పర్యవేక్షణ లోపాన్ని సూచిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ప్రజలకు అత్యవసరమైన వైద్యసేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత మంది వైద్యులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గుర్తించిన లోపాల తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, చేపట్టనున్న క్రమశిక్షణ చర్యల దృష్ట్యా డాక్టర్ వి. సునీతారాణిని సస్పెన్షన్‌లో ఉంచారు.క్రమశిక్షణ చర్యలు ముగిసే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యస్థానాన్ని విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రక్షణలోనే కాదు..ఆపదలోను అండగా పోలీసులు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: ఫిట్స్ వచ్చి రోడ్డుపై కుప్పకూలిన మహిళకు పోలీసులు ఆపన్నహస్తం అందించారు.రక్షణలోనే కాదు ఆపదలో మేం సైతం అంటున్నారు.అపస్మారక స్థితిలో పడిపోయిన మహిళకు సకాలంలో బ్లూకోర్టు కానిస్టేబుల్లు ప్రశాంత్,హోంగార్డు శ్రీనివాసచారి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించారు. ఆమెకు కాల్లు, చేతులు రుద్దటంతో స్పృహలోకి వచ్చింది. పోలీసులంటే కేవలం శాంతిభద్రతలోనే కాకుండా ఆపదలో ముందుంటం అందరిని విస్మయపరిచింది.మానవత్వంతో ఆమెకు ఎలాంటి ఆరోగ్య పరమైన ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయం అందించడంతో గ్రామస్థులు జర్నిలిస్టులు అభినందించారు.

కెసిఆర్ మరోసారి సిఎం కావాలని రాజన్నకు మొక్కులు



ప్రజా పక్షం/ వేములవాడ టౌన్: తెలంగాణలో కేసీఆర్ మరో ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ సిరిసిల్ల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ చేపట్టిన సంకల్ప పాదయాత్రకు వేములవాడ బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రజలు సుభిక్షంగా ఉంటారని నాయకులు పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాదయాత్రకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ కంచర్ల రవిగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

తనయుడి చేతిలో తండ్రి హతం

ప్రజాపక్షం/ధర్మపురి : కన్న కొడుకు చేతిలో తండ్రి దారుణహత్యకు గురైన ఘటన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెల్ల గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది.గ్రామస్తుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నేరెల్ల గ్రామానికి చెందిన మేడిపెల్లి వెంకటేశం (60)మల్లేశ్వరి దంపతులకు కొడుకు లక్ష్మణ్ తోపాటు ఇద్దరు కూతుళ్లు వున్నారు.కాగా వెంకటేశం ఇటీవల నేరెల్ల గ్రామ శివారులో పెట్రోల్ బంకు ఏర్పాటు చేయగా పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం సాయంత్రం వెంకటేశం భార్య మల్లేశ్వరి తో కలిసి బంక్ వద్ద వుండగా అక్కడికి వచ్చిన కొడుకు లక్ష్మణ్ మధ్య భూమి విషయమై వాగ్వాదం చోటు చేసుకుంది. బంకు లీజు విషయంలో తీవ్రంగా గొడవపడ్డారు. దీంతో ఆగ్రహం చెందిన లక్ష్మణ్ అక్కడే ఉన్న కర్రతో తండ్రి వెంకటేశం తలపై గట్టిగా మోదడంతో అక్కడే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు.అడ్డువచ్చిన తల్లిని సైతం కర్రతో కొట్టగా చేతికి గాయమైంది.సమాచారం అందుకున్న ధర్మపురి పోలీసులు ఘటనా స్థలానికి వెంటనే చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన

ప్రజా పక్షం/మల్యాల ః ఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా మల్యాల మండలానికి చెందిన రైతులు మెట్ల చిట్టాపూర్ గ్రామాన్ని శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలో సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న వ్యవసాయ పద్ధతులను పరిశీలించి,వాటి వినియోగం,ప్రయోజనాలపై రైతులు అవగాహన పొందారు.రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా సేంద్రీయ ఎరువులను ఉపయోగించడం ద్వారా భూసారం పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన పంటల దిగుబడులు సాధించవచ్చని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిస్సా మరియా, సిస్టర్ అరుణ, సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం,శ్రీనివాస్ రెడ్డి,అంజిరెడ్డి,రమణా రెడ్డి,శంకర్,హరినాథ్,లలితమ్మ,రూప,స్రవంతి,రమేష్, మౌనిక, గంగ, సరిత,జమున,విజయతో పాటు మొత్తం 51 మంది రైతులు,మహిళలు పాల్గొన్నారు.

సైకిల్ యాత్రకు వ్యాల్ల హరీష్ రెడ్డి సంపూర్ణ మద్దతు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ఃఃః

పోరాటాలతోనే కార్మిక హక్కుల పరిరక్షణ



ప్రజాపక్షం / మందమర్రిః కార్మికుల ఐక్యతే సంఘటిత శక్తి అని, పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోగలమని ఎఐటియుసి మందమర్రి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం మందమర్రి ఏరియాలోని కెకె 5 గని, కెకె ఓసిపి, వర్క్‌షాప్, సివిల్ విభాగాలు, యూనియన్ కార్యాలయం వద్ద ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ఎఐటియుసి కార్మికుల కోసం ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులను సాధించిందన్నారు. సింగరేణిలో వేతన ఒప్పందాలు, బోనస్, వారసత్వ ఉద్యోగాల సాధనలో ముందుండి పోరాడిందని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంట్రాక్టు కార్మికుల హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం కార్మికులంతా విభేదాలు వీడి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు భీమనాధుని సుదర్శన్, కంది శ్రీనివాస్, సోమిశెట్టి రాజేశం, పెద్దపల్లి భానయ్య, ఎగేటి రాజేశ్వర రావు, జెట్టి మల్లయ్య, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, మర్రి కుమారస్వామి, సిహెచ్‌పి శర్మ, కలువల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పటేల్ ఆశయాలు దేశ ఐక్యతకు స్ఫూర్తిదాయకం

జిఎం మునిగంటి శ్రీనివాస్

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ఃఃః

ఖాదీ ఉత్పత్తులతో చేనేతలకు భరోసా



ప్రజాపక్షం / మందమర్రిः స్వదేశీ ఉత్పత్తులను ఆదరిస్తూ చేనేత కార్మికులకు అండగా నిలవాలని ఎస్ఓ టు జిఎం జి.ఎల్. ప్రసాద్ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింగరేణి క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఖాదీ మేళాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాదీ కొనుగోళ్లతో గ్రామీణ కళాకారులకు ఆర్థిక భరోసా దక్కుతుందన్నారు. మేళాలో ఖాదీ వస్త్రాలపై 20 నుంచి 30 శాతం వరకు రాయితీ ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పలు రకాల దుస్తులతో పాటు కుటీర పరిశ్రమల ఉత్పత్తులను అమ్మకానికి ఉంచారు. సింగరేణి ఉద్యోగులకు రూ. 20 వేల వరకు క్రెడిట్ సదుపాయం కల్పించామని, ఆ మొత్తాన్ని ఐదు వాయిదాల్లో జీతం నుంచి చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎంఎం సందీప్, సీనియర్ పిఒ సత్యనారాయణ, మేళా ఇన్‌చార్జ్ చంద్రమౌళి, సంపత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సామర్థ్యం పెంపునకు కెపాసిటర్ బ్యాంకులు



ప్రజాపక్షం / రెబ్బెనఃు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు విద్యుత్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. శనివారం మండలంలోని నంబాల, వంకులం సబ్‌స్టేషన్ల పరిధిలో రెండు 11 కెవి, 660 కెవిఆర్ సామర్థ్యం కలిగిన లైన్ కెపాసిటర్ బ్యాంకులను అధికారులు ప్రారంభించి వినియోగంలోకి తెచ్చారు. నంబాల సబ్‌స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ ఫీడర్, వంకులం సబ్‌స్టేషన్ పరిధిలోని రాంపూర్ ఫీడర్‌లపై వీటిని అమర్చి ఛార్జ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఉత్తమ్ జాడే, ఎడిఇ శ్రీనివాస్, ఎఇ ఇమ్రాన్, లైన్ ఇన్ స్పెక్టర్ సురేష్, సిబ్బంది సతీష్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ని కలిసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి

ప్రజాపక్షం/భైంసాఃు ముధోల్ నియోజకవర్గంలోని బాసర,ముధోల్, తానూరు లోకేశ్వరం,నర్సాపూర్ జి,మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని,ప్రకటించి వారికి కూడా పంట నష్ట పరిహారం ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇతర సదుపాయాలు కల్పించాలని త్రాగునీరు కోసమే బోర్లను మంజూరు చేయాలని పశువులకు మేత సౌకర్యం కల్పించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ కి మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి విన్నవించి,మెమోరండం అందజేయడం జరిగింది.



అనర్హులకు నజరానా.. అర్హులకు అన్యాయమా?

రహదారిపై బైఠాయించి ఆందోళన..
అధికారుల హామీతో విరమణ

ప్రజాపక్షం / కాసిపేటఃు సింగరేణి కళ్యాణిఖని ఓపెన్ కాస్ట్ (ఓసిపి) ప్రాజెక్టులో అధికారులు అర్హులకు మొండి చేయి చూపి అనర్హులకు పరిహారం కట్టబెడుతున్నారంటూ భూనిర్వాసితులు భగ్గుమన్నారు. శనివారం మందమర్రి ఏరియా పరిధిలోని కళ్యాణిఖని ఓసిపి వద్ద సోమగూడెం (కె), లంబాడితాండ (కె) గ్రామాలకు చెందిన నిర్వాసితులు ప్రాజెక్టు వాహనాలను అడ్డుకుని రహదారిపై బైఠాయించి తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 146, 147లలో భూములు కోల్పోయిన అసలైన యజమానులకు పరిహారం ఇవ్వకుండా, సరైన పత్రాలు లేని అనర్హులకు ఎలా చెల్లించారని అధికారులను నిలదీశారు. నెలల తరబడి తిప్పుకుంటూ దాటవేత ధోరణి ప్రదర్శించడంపై మండిపడ్డారు. సమగ్ర సర్వే జరిపి అర్హులందరికీ న్యాయం చేసేవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. వాహనాల



రాకపోకలు నిలిచిపోవడంతో ప్రాజెక్ట్ అధికారి (పిఒ) రాంబాబు, ఎస్ఐ శ్రావణ్ కుమార్ అక్కడికి చేరుకుని బాధితులతో చర్చించారు. సోమవారం తహసీల్దార్‌తో మాట్లాడించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిర్వాసితులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సపాట్ శంకర్, కుర్సింగ అచ్యుత్‌రావు, బదావత్ రమేష్, భూక్య సాయి పున్నం, బదావత్ కిషన్, బానోత్ ఈశ్వరి, బోడ కిషన్, బోడ మంగులాల్, కున్సోత్ పందులు, దుర్గం వినయ్, గోనె లచ్చయ్య, బానోత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వరికి స్వస్తి పలికి ప్రత్యామ్నాయ పంటలు సాగుచేయాలి

మండల ప్రత్యేకాధికారి రాజేశ్వరి

ప్రజాపక్షం / కాసిపేటఃు ఎల్ నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో తీవ్ర నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున రైతులు వరి సాగుకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మండల ప్రత్యేకాధికారి నీరటి రాజేశ్వరి సూచించారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. రాబోయే కాలంలో నీటి సమస్య జటిలంగా మారే అవకాశముందని, తాగడానికే నీరు దొరకని పరిస్థితుల్లో పంటలకు నీరందించడం కష్టమవుతుందని పేర్కొన్నారు. తక్కువ నీటితో పండే వేరుశనగ, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటల వైపు రైతులను మళ్లించాల్సిన బాధ్యత సర్పంచ్‌లదేనని స్పష్టం చేశారు. భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం మండల పంచాయతీ అధికారి శేక్ సర్వర్ అలీ మాట్లాడుతూ, గ్రామాల్లో మంజూరైన పంచాయతీ భవ



నాలు, విఒ భవనాలు, ఇంకుడు గుంతల పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులపై వారం రోజుల్లో అదనపు కలెక్టర్‌తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ సత్యనారాయణ సింగ్, డిప్యూటీ తహసీల్దార్లు అంజయ్య, లక్ష్మి నారాయణ, ఆత్మ చైర్మన్ రవుతు సత్తయ్య, పిఏసిఎస్ చైర్మన్ శంకర్ గౌడ్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమిస్తాం

జిఎం మునిగంటి శ్రీనివాస్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ఃు శ్రీరాంపూర్ ఏరియా అక్టోబర్ నెలలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలో మెరుగైన ఫలితాలు సాధించిందని ఏరియా జిఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏరియాలోని ఐదు భూగర్భ గనులు, ఒక ఉపరితల గని నూరు శాతం కంటే అధికంగా బొగ్గు ఉత్పత్తి సాధించాయని వెల్లడించారు. అక్టోబర్‌లో మొత్తం 5.35 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 5,04,431 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 94 శాతం చేరుకున్నట్లు పేర్కొన్నారు. భూగర్భ గనుల్లో 1.15 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1,20,647 టన్నులు సాధించి 105 శాతం నమోదు చేసినట్లు వివరించారు. ఇందులో ఎస్ఆర్పి 3, 3ఎ గని 117 శాతం, ఆర్‌కె ఎస్‌టి 111 శాతం, ఆర్‌కె5 102 శాతం, ఆర్‌కె7 101 శాతం, ఎస్ఆర్పి1 గని 100 శాతం ఉత్పత్తి సాధించాయన్నారు. ఐకె 1ఎ గని 94 శాతంతో స్వల్పంగా వెనుకబడిందని చెప్పారు. ఉపరితల గనుల్లో 4.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3,83,784



టన్నులు (91 శాతం) ఉత్పత్తి చేశామని, ఎస్ఆర్పి ఒసిపి 101 శాతం, ఐకె ఒసి 67 శాతం సాధించాయని తెలిపారు. నవంబర్‌లో ఐకె ఒసిలోనూ లక్ష్యాన్ని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బొగ్గుకు డిమాండ్ పెరుగుతున్న వేళ మిగిలిన ఐదు నెలల్లో వార్షిక లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అలాగే ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఇప్పటివరకు 3,868 మందికి డిపెండెంట్ ఉద్యోగాలు, 9,801 మందికి మెడికల్ కార్డులు అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం అనిల్ కుమార్, డిజిఎం రాజన్న, డివైపిఎం క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ఐక్యతే దేశ ప్రగతికి పునాది

ప్రజాపక్షం / మందమర్రిఃు దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పరిరక్షిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రజలందరిలో జాతీయ ఐక్యతా భావన మరింత బలపడాలని మందమర్రి తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం మండల తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యాలయ సిబ్బందితో ఆయన ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ,



సంస్థానాలను ఏకతాటిపైకి తెచ్చి అఖండ భారతదేశ నిర్మాణానికి పటేల్ చేసిన సేవలు ఆదర్శప్రాయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే దేశానికి బలమని, కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలగాలని సూచించారు. దేశ ప్రగతిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

40 ఏళ్ల సింగరేణి సేవలకు ఘనంగా వీడ్కోలు



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ఃు సింగరేణి సంస్థ అభివృద్ధికి నాలుగు దశాబ్దాల పాటు విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు ఉద్యోగులను ఐఎన్‌టియుసి నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ ఐఎన్‌టియుసి–ఎస్‌సిఎంఎల్‌యు యూనియన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్పి ఒసిపి2లో పిట్ సెక్రటరీ వోరెం జగన్ అధ్యక్షతన ఈ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సంస్థలో 40 ఏళ్ల పాటు అంకితభావంతో విధులు నిర్వహించిన ఇపి ఆపరేటర్ వెంకన్న, ఫిట్టర్ ఎన్.వి. రావు, ఇపి ఆపరేటర్ వీరన్నలను యూనియన్ నాయకులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. సంస్థ పురోగతిలో వీరి సేవలు మరువలేనివని కొనియాడుతూ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు సీలం చిన్నయ్య, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు, వి. కుమారస్వామి, జనరల్ సెక్రటరీ జీవన్ జోయల్, ఎన్. సదయ్య, గొపతి రమేష్, బియ్యాల తిరుపతి, కందుల శంకరయ్య, మగ్బుల్ ఉసేన్, వి. మదన్, పరమేశ్, యాదగిరి, గాదె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ పటేల్ జయంతి



ప్రజాపక్షం / సిర్పూర్ (టి)ఃు భారత తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సిర్పూర్ రేంజ్ అటవీశాఖతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. సిర్పూర్ అటవీశాఖ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో సిబ్బంది మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో పటేల్ స్ఫూర్తితో దృఢ సంకల్పంతో పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కోట ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎపిఒ చంద్రయ్య, కార్యాలయ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. సంస్థానాలను విలీనం చేసి దేశ సమగ్రతకు కృషి చేసిన పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు.

వెదమ రాము ఆశయాలు కొనసాగించాలి

ఐటిడిఎ పిఒ మంద మకరందు

ప్రజాపక్షం / తిర్యాణిఃు గిరిజన నాయకుడు వెదమ రాము 39వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలోని ఎద్దులపాడు గ్రామంలోని ఆయన స్మారక స్థలం వద్ద ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి (పిఒ) మంద మకరందు ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. గ్రామానికి చేరుకున్న పిఒకు గిరిజన పెద్దలు, గ్రామస్తులు సంప్రదాయ పద్ధతుల్లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి, సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరేలా ఐటిడిఎ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.



నవంబర్ 3న ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర



ప్రజా పక్షం /ఖానాపూర్ ఃఖానాపూర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో ప్రజాస్వామ్య రక్షణ ర్యాలీలో భాగంగా సమావేశం నిర్వహించారు.నర్ పైన కాంగ్రెస్ పార్టీ, మిగతా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో నవంబర్ 3 న నిర్మల్ లో జరగబోయే ప్రజాస్వామ్య ఫ్గరిరక్షణ మహా పాదయాత్రలో ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ పాల్గొనాలని నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,జిల్లా కార్యదర్శి మధిర శ్రీనివాస్, ఖానాపూర్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్,ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్కుల సత్తయ్య,కౌన్సిలర్లు గుమ్ముల అశోక్,వివిధ మండల అధ్యక్షులు,మోర్చా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/దిలావర్‌పూర్ ఃభారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని దిలావర్ పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడటంలో పటేల్ చేసిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన పోషించిన కీలక పాత్రను కొనియాడారు.దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఐక్యతా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

నవంబర్ 3న నిర్మల్‌లో బిజెపి మహా పాదయాత్ర

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ఃఎస్ఐఆర్ పై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ గారు హాజరుకానున్న నేపథ్యంలో, హెలిప్యాడ్ ఏర్పాట్ల కోసం బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు,భద్రతా చర్యలు,ఇతర సౌకర్యాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.

తాళం తీశారు.. పాఠం విడిచారు!

అటకెక్కిన గిరిజన చదువు..
కునుకుపాట్లలో విద్యాశాఖ

ప్రజాపక్షం / వాంకిడిఃప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా తయారైంది. వాంకిడి మండలంలోని పాటగూడ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల పనివేళల్లో భవనం తెరిచి ఉన్నా.. తరగతి గదుల్లో అటు బోధించే పంతుళ్లు కనిపించలేదు, ఇటు చదువుకునే చిన్నారులూ హాజరుకాలేదు. శనివారం పాఠశాల తెరిచి ఉన్నప్పటికీ ప్రాంగణమంతా బోసిపోయి నిర్మానుష్యంగా మారడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. మారుమూల పాఠశాలల నిర్వహణపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందనడానికి ఈ ఘటనే ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది.

పర్యవేక్షణ కరవై.. పడకేసిన విద్యాబోధన

మారుమూల అటవీ ప్రాంతాల్లోని గిరిజన బిడ్డలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో అధికారుల తనిఖీలు పూర్తిగా కరువవడంతో పాఠశాలల నిర్వహణ అటకెక్కింది. పాఠశాల పనివేళల్లో భవనం



తెరిచి ఉంచి ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్లారు, విద్యార్థులు అసలు ఎందుకు రాలేదన్న దానిపై స్థానికులు తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని విధులకు గైర్హాజరవుతున్న తీరుపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

గిరిజన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఆలవాలం కావాల్సిన బడులు ఇలా బోసిపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. పాటగూడ పాఠశాల దుస్థితిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. పాఠశాల నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థులకు నిరంతరాయంగా విద్యాబోధన అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాపక్షం/భైంసా ఃభైంసా గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో 2026–27 విద్యా సంవత్సరానికి గాను రెండు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో కౌన్సెలింగ్ తర్వాత మిగిలిన ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు 06.11.2026 (శుక్రవారం) నాడు వారికి 7–11–2026 శనివారం నాడు ఇంగ్లీష్ వారికి కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న పీజీ కోర్సులు: ఇంగ్లీష్,2026 లో అర్హత సాధించిన అభ్యర్థులతో పాటు అర్హత సాధించని వారు పరీక్ష రాయని వారు కూడా ఈ స్పాట్ అడ్మిషన్లకు హాజరు కావచ్చని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.అయితే సంబంధిత కోర్సుకు నోటిఫికేషన్లో సూచించిన అర్హత నిబంధనలను తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఫీజు రీయింబర్స్మెంట్, ఉపకార వేతనాలు కన్వీనర్ కోటాలో ప్రవేశం పొందిన అర్హులైన విద్యార్థులకు మాత్రమే వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరే విద్యార్థులు కోర్సు ఫీజును స్వయంగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రవేశం పొందే సమయంలో రూ.2,100/ ప్రాసెసింగ్ ఫీజును కళాశాలలో చెల్లించాలి. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో స్వయంగా హాజరు కావాలి. ఒరిజినల్ సర్టిఫికెట్లు లేని వారిని అనుమతించరు. ర్యాంక్ కార్డు (అర్హత సాధించిన వారు), 2. , 3. ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు,4.డిగ్రీ అవసర మైన వారు కుల, 8.నివాస సర్టిఫికెట్లు తీసుకురావాలి. ప్రవేశం ఆమోదం పొందిన తర్వాత మినహా మిగతా ఒరిజినల్ సర్టిఫికెట్లను తిరిగి ఇస్తారు. మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, సీట్ల లభ్యతను బట్టి అదే రోజు ప్రవేశాలు కల్పిస్తారు.

కళాశాల వారి గా ఖాళీలు కళాశాల నోటీసు బోర్డుపై అందుబాటులో ఉన్నాయి. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, గ్రంథాలయ సౌకర్యం, తక్కువ ఫీజులతో ప్రభుత్వ కళాశాలలో పీజీ విద్యను అభ్యసించేందుకు భైంసా, ముధోల్,నిర్మల్,పరిసర ప్రాంతాల డిగ్రీ ఉత్తీర్ణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. మరిన్ని వివరాలకు కళాశాల ప్రిన్సిపాలు కర్రోళ్ల బుచ్చయ్య 9963308287 లేదా పీజీ కోఆర్డినేటర్ డా. రవి కుమార్ 9010616543 ను సంప్రదించవచ్చు.

గురుకులంలో ఘనంగా 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్' కార్యక్రమం

జడ్జి కుంభ సందీప్

ప్రజాపక్షం/బోథ్ ఃబోథ్ మండలంలోని బాలికల గురుకుల పాఠశాలలో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్' ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బోథ్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కుంభ సందీప్ మాట్లాడుతూ విద్యార్థులకు పోక్సో చట్టం బాలికల హక్కులు లైంగిక వేధింపులు బాల్య వివాహాలుసురక్షితమైన–అసురక్షితమైన స్పర్శలు వ్యక్తిగత హద్దులు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైతే నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని,సహాయం అందేవరకు చెబుతూనే ఉండాలని సూచించారు.పిల్లల భద్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏజిపి పంద్రం శంకర్,న్యాయవాది కుమ్మరి విజయ్ కుమార్,ప్రిన్సిపాల్ జీ.సంగీత వైస్ ప్రిన్సిపాల్ లత,లైలా ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



నూతన సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజా పక్షం /ఖానాపూర్ ఃఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీ 11వ వార్డులో నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాలు, సహకారంతో ఈ పనులను నిర్మల్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు,11వ వార్డ్ కౌన్సిలర్ రాజురా సత్యం ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజురా సత్యం మాట్లాడుతూ విద్యానగర్ కాలనీలో ఎన్నో రోజుల నుండి రోడ్డు మరమ్మతులకు గురై ప్రజలు,వాహనదారులు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకారంతో మంజూరైన సిసి రోడ్డు పనులను ఈరోజు ప్రారంభించామన్నారు.మున్సిపాలిటీ ప్రతి వార్డులలో కూడా నూతన సిసి రోడ్లను ఎమ్మెల్యే మంజూరు చేస్తున్నారని, త్వరలోనే ప్రతి వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.అనంతరం కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాయకులు లాలు నాయక్ ,మున్సిపాలిటీ ఏఈ జూడి శ్రీనివాస్ గారు, మున్సిపాలిటీ సిబ్బంది సురేష్,కాలనీ వాసులు, పాల్గొన్నారు.



ఐదు మండలాలను సైతం కరువు మండలాలుగా ప్రకటించాలి

ప్రజాపక్షం/ముధోల్ : నియోజకవర్గంలోని బాసర, ముధోల్, తానూర్, లోకేశ్వరం, నర్సాపూర్ (జి) మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు తగిన న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు కోరారు.ఈ మేరకు శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.రైతులకు పంట నష్టపరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ,ప్రభుత్వం అందించే ఇతర సహాయ సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తాగునీటి అవసరాల కోసం బోర్లు మంజూరు చేయాలని,పశువులకు సరిపడా మేత సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. నియోజకవర్గంలోని రైతులు,గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణ కు విముక్తి

ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్

ప్రజా పక్షం/భైంసా ఃఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వల్లే తెలంగాణకు స్వాతంత్రం లభించిందని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్,బిజెపి జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ అన్నారు.శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ని పురస్కరించుకొని ఎస్ ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో జయంతి కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు.తొలి ఉప ప్రధాని గా హోం శాఖ సహాయ మంత్రి గా దేశం లో 562 సంస్థానాలను విలీనం చేయడం లో అయన పాత్ర కీలకం అన్నారు.. నిజాం మెడలు వంచి రాష్ట్రానికి స్వాతంత్రం తెచ్చి, బానిస సంకెళ్ళ నుండి విముక్తి కలిగించిన సర్దార్ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకొని దేశ సమైగ్రత కు పాటు పడాలన్నారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి తో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నారెడ్డి,జిల్లాకార్యదర్శి తాడేవార్ సాయినాథ్,బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము తో పాటు జిల్లా నాయకులు,మండల నాయకులు,సర్పంచ్ లు పాల్గొన్నారు.

గంగాపూర్‌లో యువకుడు అదృశ్యం



ప్రజా పక్షం /ఖానాపూర్ ఃఖానాపూర్ నియోజకవర్గం కడం మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ అభి అనే యువకుడు కనిపించకుండా పోయిన విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వెంటనే స్పందించారు.స్థానిక గంగాపూర్ గ్రామ ప్రజలతో కలిసి ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసి యువకుడి అదృశ్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రాథోడ్ అభి తల్లిదండ్రులను పరామర్శించి, కుమారుడు కనిపించకుండా పోవడంతో తీవ్ర ఆవేదనలో ఉన్న వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.రాథోడ్ అభి ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించి, క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గంగాపూర్ గ్రామ ప్రజలు,స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో బిఆర్ఎస్ రైతు గర్జన సభ

ప్రజా పక్షం /ఖానాపూర్ ఃఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "రైతు గర్జన" సభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారని.ఈ సభకు ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతు సోదరులు,పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పిలుపునిచ్చారు.ఖానాపూర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయం నుంచి ఆదిలాబాద్‌కు బయలుదేరడం జరుగుతుందని,ప్రతి ఒక్కరు సరైన సమయానికి వచ్చి సభను విజయవంతం చేయాలని తెలిపారు.

పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాపక్షం/నిర్మల్ ‌: సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు, ఐక్యతా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు.మరోవైపు భైంసా పురపాలక సంఘ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్‌పై పలువురు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ఆయనకు సంఘీభావం ప్రకటించాయి.ఈ రెండు కార్యక్రమాలు శనివారం నిర్మల్‌లో జరిగాయి.సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా,స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు.ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు ప్రజాసేవకు అంకితమై దేశాభివృద్ధికి కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు.భైంసా పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న అధికారికి ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్,వెంకట మాధవ రావు,టీజీఈజేఈసీ గౌరవాధ్యక్షుడు ఎం.సి. లింగన్న, ఛైర్మన్ వి.ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి పి.సి.రెడ్డి, టీజీవో ప్రధాన కార్యదర్శి రమేష్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రవికుమార్,పెన్షనర్ల సంఘం నాయకులు,వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

ప్రజాపక్షం/బోథ్ ‌: దేశ సమగ్రతకు ఉక్కు కవచంలా నిలిచి పేదల సంక్షేమమే పాలనకు ప్రాధాన్యంగా భావించి భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.ఇందిరాగాంధీ ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి, ఒక స్ఫూర్తి, దేశ చరిత్రను మలిచిన ధైర్యానికి ప్రతీక అని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత, ఆత్మగౌరవం కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు,పేదలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషితరతరాలకుమార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పాసుల చంటి,జిల్లా జనరల్ సెక్రటరీ అబ్రార్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు నర్సింహా దాస్,జనరల్ సెక్రటరీ అబూద్,మాజీ ఎంపీటీసీ షేక్, బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ అలీమ్,ఆత్మ డైరెక్టర్ రహీముద్దీన్,వార్డు మెంబర్ షకీర్,సెక్రటరీ నీరజ,తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

విజ్ఞాన సముపార్జనకు మరో ముందడుగు

ప్రజా పక్షం/భైంసా ‌: ఆచరణాత్మక విద్య ద్వారానే సంపూర్ణ విజ్ఞానం సాధ్యమవుతుందని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా విద్యార్థుల క్షేత్ర పర్యటన మరోసారి నిరూపించింది.పుస్తకాల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానంతో పాటు పరిశీలనా శక్తి, విశ్లేషణాత్మక దృక్పథం పెంపొందుతాయి. ఈ లక్ష్యంతో కళాశాల విద్యార్థులకు క్షేత్ర పర్యటన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులు మార్కెట్ యార్డు, మున్సిపాలిటీ, బ్యాంకు, చారిత్రక దేవాలయాలను సందర్శించారు.ఆయా సంస్థల పనితీరు,పరిపాలనా విధానాలు,ఆర్థిక లావాదేవీలు, మార్కెట్ నిర్వహణ వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.అదేవిధంగా ఆయా ప్రాంతాల చారిత్రక, సామాజిక, సాంస్కృతిక విశేషాలు, భౌగోళిక పరిస్థితులు, ప్రకృతి వనరులు, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన పొందారు.ముఖ్యంగా సైన్స్ విద్యార్థులకు ప్రయోగాత్మక పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి ఇటువంటి క్షేత్ర పర్యటనలు ఎంతో ఉపయోగపడతాయి. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, పరిశీలనా నైపుణ్యం,బృంద స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి.గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిని సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి విద్యా సంబంధిత కార్యక్రమాలను నిరంతరం ప్రోత్సహిస్తోంది.ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జె. భీమారావు మార్గదర్శకత్వంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ. రాజు,డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ నహీదా,సురేందర్,రాజయ్య,మత్యం,ఇర్ఫాన్,అబ్దుల్లా, మజర్,రామకృష్ణ దివ్య,డాక్టర్ సుధాకర్,ఉజుమా అఫ్రీన్, తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.



ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా పక్షం /ఖానాపూర్ ‌: ఖానాపూర్ గోదాం ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు భూక్య రమేష్ జెండా ఆవిష్కరణ చేసి, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై మహానగరంలో లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్,బిపిన్ చంద్రపాల్, నారాయణ మల్హార్ జోషి, దివాన్ చామన్ లాల్, జోసెఫ్ బాప్టిస్టా నాయకత్వాన ఏఐటీయూసీ స్థాపించబడిందన్నారు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ దేశ స్వాతంత్ర పోరాటంలోను, అనేక సంస్థల్లో జరిగిన పోరాటంలోను కార్మిక లోకాన్ని ఏకం చేసి కదిలించిందన్నారు.నూట ఏడేళ్ల సుదీర్ఘ పోరాటంలో శ్రామిక, కార్మిక వర్గానికి ఏఐటీయూసీ భరోసాగా నిలిచిందని, కార్మికుల పక్షాన ఏఐటీయూసీ చేపట్టిన పోరాట ఉద్యమాలతోనే అనేక హక్కులు సాధించబడ్డాయన్నారు. 20 గంటల పనిని 8 గంటలకు తగ్గించాలని, వారంలో ఒకరోజు సెలవు దినంగా ప్రకటించాలని పోరాటం చేసిన చరిత్ర ఏఐటీయూసీదే అన్నారు. భారత దేశంలోనే మొట్టమొదటి సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు.పాలక ప్రభుత్వాల తీరుతో రైల్వే, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, బ్యాంకు,రక్షణ రంగాలు ప్రైవేటు పరం అయ్యాయని, పాలకుల తీరుతో పేదలు మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా మారుతున్నారని విమర్శించారు.ఎన్నో త్యాగాలతో,పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా చేసి కార్మిక హక్కులను హరిస్తున్నారని,కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులు ఏఐటీయూసీ నాయకత్వంలో పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు భీమేష్,మండల అధ్యక్షులు పిల్లి రమేష్, జగన్,గంగన్న,నాగన్న,తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అవసరాల పిల్లలను తొలిదశలోనే గుర్తించాలి

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ‌: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను ప్రాథమిక దశలోనే గుర్తించి, వారికి తగిన విద్యా సహాయం అందించాలని జిల్లా విలీన విద్య సమన్వయకర్త ఎన్. ప్రవీణ్ కుమార్ సూచించారు.ప్రభుత్వ విద్యా శాఖ,సమగ్ర శిక్ష నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రశాస్త్ యాప్‌పై జిల్లా స్థాయి ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమీకృత విద్యా వనరుల ఉపాధ్యాయులు (ఐఈఆర్‌పీలు), ప్రత్యేక ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాస్త్ యాప్ ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను తొలిదశలోనే గుర్తించడం, వివిధ వైకల్యాల లక్షణాలను పరిశీలించడం, విద్యార్థుల వివరాలను నమోదు చేయడం,స్క్రీనింగ్ ప్రక్రియను నిర్వహించడం వంటి అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థికి సమాన విద్యావకాశాలు కల్పించడమే లక్ష్యంగా విద్యాశాఖ పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన విద్యా సహాయం, ఇతర సేవలు అందించడం ద్వారా నాణ్యమైన విద్యను అందించవచ్చని వివరించారు. సమ్మిళిత విద్యను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు.జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తిరిగి మండల స్థాయిలో అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కళాశాలల ప్రిన్సిపాళ్లకు అర్ధరోజు శిక్షణ ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం,జిల్లా వనరుల ఉపాధ్యాయులు దయానంద్,రాజశేఖర్, సునీల్, నరేష్, వినోద్, ఉపాధ్యాయులు,ఐఈఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాపక్షం/నిర్మల్ ‌: సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు, ఐక్యతా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు.మరోవైపు భైంసా పురపాలక సంఘ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశంలో కలెక్టర్‌పై పలువురు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ఆయనకు సంఘీభావం ప్రకటించాయి.ఈ రెండు కార్యక్రమాలు శనివారం నిర్మల్‌లో జరిగాయి.సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతికు ఘన నివాళులు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ‌: భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని శ్రీ కూచాడి శ్రీహరి రావు క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీ కూచాడి శ్రీహరిరావు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీ కి ఒక ప్రత్యేక మైన స్థానం ఉందని,దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ పరిపాలనలో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.దేశ సమగ్రత,సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.ముఖ్యంగా బ్యాంకుల జాతీయీకరణ,రాజభరణాల రద్దు వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.పేదలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆమె ప్రవేశపెట్టిన కార్యక్రమాలు భారత రాజకీయ చరితలో ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు.దేశం ఎదుర్కొన్న అనేక క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు,ఆమె చేసిన త్యాగాలు, దేశం పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధి, ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీహరి రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,ఇందిరా గాంధీ అభిమానులు తదితరులు పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

ఓటు హక్కును హరించే 'ఎస్ఐఆర్' ప్రక్రియను నిలిపివేయాలి!

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ ‌: రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాసే విధంగా సాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నిర్మల్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఎన్నికల కమిషన్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ జిల్లా సమితి ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కైలాష్ మాట్లాడుతూ ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అని పేర్కొన్నారు. ఓటరు జాబితాల సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్క అర్హుడైన పౌరుడు కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటుకు విలువ ఉంటుందని,ఓటు హక్కును పరిరక్షించడం ఎన్నికల కమిషన్ బాధ్యత అని అన్నారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు.అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపునకు దారితీసే చర్యలను తక్షణమే నిలిపివేసి, ఎస్ఐఆర్ ప్రక్రియపై పునరాలోచన చేయాలని కోరారు.ఓటు హక్కు పరిరక్షణలో ఎన్నికల కమిషన్ విఫలమైందని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం విద్యార్థి సమాజం,ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అస్లం,నాయకులు వినేష్,అఖిల్,సిద్ధు,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు నిర్మల్ ముస్తాబు!

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ ‌: రాష్ట్రస్థాయి అండర్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు నిర్మల్ జిల్లా ఆతిథ్యం ఇవ్వనుంది. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న ఈ పోటీల నిర్వహణకు సంబంధించి స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో మైదానాలను సిద్ధం చేస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు,కోచ్‌లు,మేనేజర్లు,రాష్ట్ర,జిల్లా స్థాయి అధ్యక్ష,కార్యదర్శులు కలిపి సుమారు 600 మంది పాల్గొననున్నారు.ఆదివారం నుంచి మ్యాచ్‌లు ప్రారంభమై సోమవారంతో పోటీలు ముగియనున్నాయి. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులకు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం లభించనుంది.శనివారం పోటీల నిర్వహణకు సిద్ధం చేస్తున్న క్రీడా మైదానాలను వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పరిశీలించారు. జిల్లా అధ్యక్షుడు పోశెట్టి, కార్యదర్శి అన్నపూర్ణ,డీజీపేట కార్యదర్శి వన్నెల భూమన్న,వ్యాయామ ఉపాధ్యాయుడు గస్కంటి గంగాధర్ తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.